అరకొర నీరు.. వరి రైతుకు కన్నీరు



గుంతలు కూడా నిండని చింతలపల్లె చెరువు



నీరులేక బోసిపోయిన సిద్ధమూర్తిపల్లె పంట కాలువ

కలసపాడు: తెలుగుగంగ ఎడమ కాలువకు అధికారులు సెప్టెంబర్ 17న అరకొర నీటిని విడుదల చేశారు. అయితే 20 రోజులు అవుతున్నా చివరి ఆయకట్టు అయిన కలసపాడు మండలంలోని చెరువులకు గాని పంట కాలువలకు గాని నీరు అందకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తెలుగుగంగ ఎడమ కాలువ ఆయకట్టు కింద వరి, పత్తి, కంది పంటలను వేల ఎకరాల్లో సాగు చేశారు. వరిపంట పొట్టదశలో ఉంది. తెలుగుగంగ నీరు వస్తే పంట చేతికి అందుతుందని రైతులు అనుకున్న తరుణంలో పంట కాలువలకు నీరు అందకపోవడంతో రైతులు వరిపంట చేతికందే స్థితిలో లేదని ఆవేదన చెందుతున్నారు. వచ్చే అరకొర నీరు కాశినాయన మండలంలోని బొక్కినేరు ద్వారా ఎల్‌ఎస్‌పీ డ్యాంకు నీరు ఇవ్వడంతో ఎడమ కాలువ ద్వారా చెరువులకు నీరు రావడం లేదని ఆయకట్టు రైతులు వాపోతున్నారు. 20 రోజులు అవుతున్నా మండలంలోని పెండ్లిమర్రి, ఓబుళాపురం, పిట్టిగుంట, అక్కిసిద్దుపల్లె, చింతలపల్లె చెరువులకి నీరు రాలేదని రైతులు తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తెలుగుగంగ ఎడమ కాలువకు ఎక్కువ నీటిని విడుదల చేసి చెరువులకు, పంట కాలువలకు నీరు అందించి పంటలను కాపాడాలని కోరుతున్నారు.

పీఆర్సీ అమలులో జాప్యం తగదు

బద్వేలు అర్బన్: 12వ పీఆర్సీ అమలులో జాప్యం చేస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయులను నిరాశపరచవద్దని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్రెడ్డి సంగమేశ్వర్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఎస్టీయూ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2023 జూలై నుండి 12వ పీఆర్సీ అమలు కావలసి ఉండగా ఇంతవరకూ కమిషన్ ఏర్పాటు గానీ, విధివిధానాలు గానీ ప్రకటించకపోవడం సరికాదన్నారు. పీఆర్సీ అమలులో జాప్యం జరుగుతున్న నేపథ్యంలో సత్వరమే దసరా కానుకగా ఇంటీరియల్ రిలీఫ్‌ను ప్రకటించాలని కోరారు. అలాగే ప్రభుత్వ బీమా సంస్థ అయిన ఏపీజీఎల్ఐ క్లెయిమ్‌లు మెచ్యూరిటీ పూర్తయినా సంవత్సర కాలంగా ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను పెండింగ్‌లో ఉంచారని అన్నారు. అలాగే సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల నెలవారీ కంట్రిబ్యూషన్ వారి నెంబర్లకు సంవత్సరం పైగా జమ కావడం లేదని, క్యాష్ రూపంలో చెల్లించాల్సిన డీఏ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, తక్షణమే వీటిని చెల్లించాలని కోరారు. సమావేశంలో ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, సి.రామచంద్రారెడ్డి, రాష్ట్ర కమిటీ కన్వీనర్లు వెంకటసుబ్బయ్య, శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు రమేష్ రాజా, జిల్లా నాయకులు నరసింహారెడ్డి, భాస్కర్‌రెడ్డి, గోవిందు, విజయకుమార్‌రెడ్డి, శేషారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై దృష్టి సారించండి



మాట్లాడుతున్న ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి

దువ్వూరు: ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి సారించాలని ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయ సభాభవనంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. సమావేశంలో ఎంపీడీఓ రామకృష్ణయ్య, తహసీల్దార్ అక్బల్ బాషా, జెడ్పీటీసీ మేరువ కృష్ణయ్య, మండల వ్యవసాయాధికారి అమరనాథరెడ్డి, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

సామూహిక కుంకుమార్చన



కుంకుమార్చన చేస్తున్న మహిళలు

మైదుకూరు: మైదుకూరులోని శ్రీపార్వతి సమేత భీమేశ్వరస్వామి ఆలయంలో గురువారం సాయంత్రం సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. దసరా ఉత్సవాల్లో భాగంగా ఆలయ అర్చకులు మాధవాచార్యులు, లోకేశ్వరాచారి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో మహిళలు పార్వతి దేవి నమోస్తుతే అంటూ సామూహిక కుంకుమార్చన చేశారు.

సమస్యలను తెలుసుకునేందుకు 'గ్రామోదయం'

గోపవరం: ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకే గ్రామోదయం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ కలెక్టర్, మండల ప్రత్యేకాధికారి వెంకటపతి పేర్కొన్నారు. ఆయన గురువారం మండలంలోని బేతాయపల్లె పంచాయతీ ప్రాజెక్టుకాలనీ–2లో అన్ని శాఖల అధికారులతో కలిసి గ్రామంలో నడుచుకుంటూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బేతాయపల్లె ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రాన్ని సందర్శించి పారిశుధ్యం విషయంలో చేపడుతున్న కార్యక్రమాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో తహసీల్దారు త్రిభువన్‌రెడ్డి, ఈఓపీఆర్‌డీ హసీనా, వైద్యాధికారులు మహేశ్వర్‌రెడ్డి, మురళీక్రిష్ణ, ఎంఈఓ చెన్నయ్య, పంచాయతీ కార్యదర్శులు విజయకుమార్, శ్రీనివాసులరెడ్డి, మోశ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మిదేవి పాల్గొన్నారు.

బి.కోడూరు: మండలంలోని తంగేడుపల్లె గ్రామంలో సర్పంచ్ గోడిలక్ష్మిదేవి ఆధ్వర్యంలో ఎంపీడీఓ భాస్కర్‌రావు అధ్యక్షతన గ్రామోదయం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి, మండల ప్రత్యేకాధికారి అయితా నాగేశ్వరరావు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చాపాడు: మండలంలోని బద్రిపల్లె గ్రామంలో గ్రామోదయం కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి విజయలక్ష్మి, తహసీల్దారు రమాకుమారి, ఈఓపీఆర్డీ రాధాకృష్ణవేణి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మహమ్మద్, వెలుగు ఏపీఎం శ్రీధర్, ఉపాధి ఏపీఓ జగదీశ్వర్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సుబ్బరత్నమ్మ, రాజ్యలక్ష్మి, సీహెచ్‌ఓ మహదేవయ్య, ఆరోగ్య విస్తరణాధికారి రాఘవయ్య, పీహెచ్‌ఎన్ సుకన్య, హెల్త్ సూపర్‌వైజర్లు సరస్వతి, బాబుల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కాశినాయన : మండలంలోని గంగనపల్లె గ్రామంలో గ్రామోదయం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి నరసింహారెడ్డి, ఎంఈఓ నిర్మల, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్, హౌసింగ్ ఏఈలు పుల్లయ్య, సందీప్, బాలిరెడ్డి, వైద్యాధికారులు డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ పుష్ప, ఏఓ సీతారామిరెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ చంద్రకళ, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రాజుపాళెం: రాజుపాళెంలో మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్ నాయక్ పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తహసీల్దారు వెంకటేశ్వర్లు, ఈఓపీఆర్డీ షాకీర్ ఆలీఖాన్, ట్రాన్స్‌కో ఏఈ వేణుగోపాల్, ఆర్‌ఐ హుస్సేన్‌రెడ్డి, లక్ష్మీదేవి, విజయేశ్వరి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ప్రొద్దుటూరు: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తమకు మద్దతు ఇవ్వాలని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించినట్లు ఎస్టీయూ(డీ) రాష్ట్ర అధ్యక్షుడు రావుల సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అమలులో కూటమి ప్రభుత్వం జాప్యం చేస్తోందన్నారు. 12వ పీఆర్సీకి సంబంధించిన మధ్యంతర భృతి వెంటనే ప్రకటించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని మాజీ సీఎం జగన్‌ను కోరినట్లు ఆయన తెలిపారు. 11వ పీఆర్సీకి సంబంధించిన బకాయిలను విడతల వారీగా ఉపాధ్యాయుల ఖాతాల్లో జమ చేయించాలని, తల్లికి వందనం పథకాన్ని అమలు చేసేలా చూడాలని మాజీ సీఎం జగన్‌కు విన్నవించినట్లు తెలిపారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగం కోటేశ్వరరావు పాల్గొన్నారు.

క్లుప్తంగా

అమ్మవారిశాలలో ఎమ్మెల్సీ ప్రత్యేక పూజలు



ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డిని సన్మానిస్తున్న ఆర్యవైశ్యులు

బద్వేలు అర్బన్: దసరా ఉత్సవాల్లో భాగంగా స్థానిక అమ్మవారిశాలలో ఎమ్మెల్సీ డీసీ గోవింద రెడ్డి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆర్యవైశ్య వర్తక సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీకి పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలోని అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు చేయించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి, కుడా మాజీ చైర్మన్ గురుమోహన్, మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆర్.వి.సాయిక్రిష్ణ, కౌన్సిలర్ సి.వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరీ కె.నాగరాజ పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు కల్చరల్: వాసవి కన్యకాపరమేశ్వరిదేవి అమ్మవారిని గురువారం రాత్రి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి దర్శించుకున్నారు. ఆర్యవైశ్య సభ ప్రతినిధులు అమ్మవారి ప్రసాదం, జ్ఞాపిక అందించి శాలువాతో సత్కరించారు. జమ్మలమడుగు ఆర్డీఓ ఆదిమూలపు సాయిశ్రీ వాసవీ మాతను దర్శించుకున్నారు. ఆర్యవైశ్య సభ ప్రతినిధులు ఆర్డీఓకు అమ్మవారి చిత్రపటం, జ్ఞాపిక, ప్రసాదం అందజేశారు.

రహదారిని పునరుద్ధరించాలి



తహసీల్దార్ గంగయ్యకు వినతి పత్రం అందిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ప్రొద్దుటూరు కల్చరల్: చౌడూరు నుంచి ప్రధాన రహదారికి వెళ్లే మార్గం పునరుద్ధరించాలని గ్రామస్థుడు చింతకుంట ఓబయ్య స్థానిక తహసీల్దారు గంగయ్యకు గురువారం వినతిప్రతం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ కాలనీకి వెళ్లడానికి ఉన్న ఒకే రస్తాను చంద్ర ఓబుళరెడ్డి జేసీబీతో ధ్వంసం చేశారని, ఆయన కట్టుకున్న స్థలం డీకేటీ పట్టా కావడంతో చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బాలలక్ష్మయ్య, రమేష్, బాలయ్య పాల్గొన్నారు.

14 నుంచి పల్లె పండుగ

చాపాడు: మండల వ్యాప్తంగా ఈ నెల 14 నుంచి 20 వరకూ పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఉపాధి ఏపీఓ జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద గ్రామాలలో సీమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. 14న నాగులపల్లె, ఖాదర్‌పల్లె, పల్లవోలు, 15న చాపాడు, పెద్దగురువళూరు, అల్లాడుపల్లె, 16న అయ్యవారిపల్లె, రాజువారిపేట, ఎస్.ఓబాయపల్లె, 17న మడూరు, అన్నవరం, టీఓపల్లె, 18న విశ్వనాథపురం, సోమాపురం, సిద్దారెడ్డిపల్లె, 19న చియ్యపాడు, లక్ష్మీపేట, బద్రిపల్లె, 20న కుచ్చుపాప, వెదురూరు గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని ఏపీఓ చెప్పారు.

మండల అభివృద్ధికి కలిసికట్టుగా పని చేద్దాం

మైదుకూరు: మండల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా పనిచేయాలని మండల వైస్ ఎంపీపీ ఊటుకూరు రఘురామిరెడ్డి తెలిపారు. ఎంపీడీఓ శ్రీధర్‌నాయుడు అధ్యక్షతన గురువారం మైదుకూరు మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రఘురామిరెడ్డి మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు. సమావేశంలో మండల వ్యవసాయాధికారి లక్ష్మీప్రసన్న, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ భరత్ కుమార్‌రెడ్డితోపాటు పలు శాఖలకు సంబంధించిన అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

బ్రహ్మంగారిమఠం: గత ప్రభుత్వాలు నిరుపేదలకు ఇచ్చిన పట్టాలకు సంబంధించిన భూములు చూపాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యు శివకుమార్ తహసీల్దార్ దామోదర్‌రెడ్డి వినతి పత్రం ఇచ్చాడు. 17 ఏళ్ల క్రితం నిరుపేద రైతులకు అసైన్‌మెంట్ ద్వారా భూ పంపిణీ చేశారని తెలిపారు. ఆ భూములు ఎక్కడ ఉన్నాయనేది ఇంత వరకు చూపలేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యుడు సునీల్, ఎర్రవల్లి అజయ్, రాజశేఖర్, దేవ, అరవింద్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.


'ఎంపీగా అసదుద్దీన్ ఓవైసీ అనర్హుడు'

ప్రొద్దుటూరు క్రైం: అసదుద్దీన్ ఓవైసీ ఎంపీగా అనర్హుడని రాష్ట్రీయ హిందూ వాహనీ సంఘటన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె శ్రీనివాసులు పేర్కొన్నారు. విలేకరులతో గురువారం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి ఎంఐఎం అభ్యర్థిగా ఎన్నికైన అసదుద్దీన్ ఓవైసీ పార్లమెంట్‌లో జై పాలస్తీనా నినాదాలు చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు.

అపురూపం.. అమ్మవారి దర్శనం



ప్రొద్దుటూరు కల్చరల్: రతనాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో మహిషాసురమర్దినిగా..



చెన్నకేశవస్వామి ఆలయంలో కాళింగమర్దినిగా



రాజరాజేశ్వరిదేవీ ఆలయంలో మహిషాసురమర్దినిగా



వినాయకనగర్ చౌడేశ్వరీదేవి ఆలయంలో మహిషాసురమర్దినిగా...




గౌరమ్మ కట్టలో మహిషాసురమర్దినిగా



43వేల గాజులతో రూపొందించిన అమ్మవారి శ్రీచక్రం

శరన్నవరాత్రి ఉత్సవాలు అట్టహాసంగా జరుగుతున్నాయి. దుర్గాష్టమి రోజున వేలాది భక్తులు ఆలయాలకు రావడంతో కిటకిటలాడాయి. వేద పండితులు ఉదయమే అమ్మవారిని ప్రత్యేక పూజలు జరిపారు. సాయంత్రం అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మహిళలు ఆలయాలకు పోటెత్తడంతో వీధులన్నీ కిటకిటలాడాయి.

–సాక్షి, నెట్‌వర్క్



కలసపాడు: మహిషాసురమర్దినిదేవి అలంకారంలో అమ్మవారు



పోరుమామిళ్ల: మహిషాసురమర్దినిగా వాసవీమాత



రాజుపాళెం : దుర్గాదేవి అలంకారంలో పార్వతీదేవి



బద్వేలు అర్బన్: కోదండ రామాలయంలో శ్రీనరసింహావతారం



బద్వేలు అర్బన్: అమ్మవారిశాలలో మహిషాసురమర్దిని అలంకారం



బ్రహ్మంగారిమఠం : శ్రీ ఈశ్వరీదేవిమఠంలో దుర్గాదేవి అలంకరణ



బి.మఠం : అమ్మవారిశాలలో మహిషాసురమర్దినిగా..



పోరుమామిళ్ల: ఆకట్టుకున్న కళాకారుల నృత్యాలు